వలంటీర్ వ్యవస్థపై పవన్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్

విశాలాంధ్ర-కొత్తూరు... ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ విశేష సేవలు అందిస్తున్న వలేంటర్ వ్యవస్థను అసభ్యకరంగా విమర్శలు, ఆరోపణలు చేసిన జనసేన అధినేత పవన్కళ్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వైఎస్సార్ నాయకులు రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ మీడియా తో మాట్లాడారు ఒక రాజకీయ పార్టీకి అధినేతగా ఉండి అవాస్తవాలు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదని ఆయన అన్నారు. అలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రజలు ముంగితకు సేవలు అందిస్తున్న వ్యవస్థపై పవన్కళ్యాణ్ విరుచుకుపడ్డారు అని తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. బేషరత్‌గా తన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో వైసీపీ నాయకులు గోగుల వరప్రసాద్‌రావు నాయుడు, కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి ప్రతినిధి పడాల లక్ష్మణరావు, పిన్నింటి రామరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు చేరువలో సేవలు

టెక్కలి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త దువ్వాడ వాణి శ్రీనివాస్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు దగ్గర్లో మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని టెక్కలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దువ్వాడ వాణి శ్రీనివాస్ అన్నారు. బుధవారం లింగుడు పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ తై నారాయణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రిగా సచివాలయాల ద్వారా అనేక సేవలు అందుతున్నాయని ఆమె అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధ్రువపత్రాలు ప్రజలకు ఉచితంగా సచివాలయ ద్వారా జారీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం వివిధ రకాల సేవలకు సంబంధించిన ధ్రుపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షులు నక్క చింతామణి భీమారావు, మండల పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్ నాయకులు (గోవిందరావు), మండల వైకాపా కన్వీనర్ కోత సతీష్, మేఘవరం సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, మండల సచివాలయాల కన్వీనర్, టెక్కలి నియోజకవర్గం జేసీసీ కన్వీనర్ మోడీ భాస్కర్ రెడ్డి, నౌపడ సర్పంచ్ ప్రతినిధి, పిఎసిఎస్ డైరెక్టర్ పిలక రవికుమార్ రెడ్డితోపాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

తెప్పలకు ఐరావతం జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-పలాస: హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళానిలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠి డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పలాసకు చెందిన జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు, నటులు, రచయిత, లయన్స్ జిల్లా చైర్మన్ తెప్పల కృష్ణమూర్తికి ఐరావతం జాతీయ పురస్కారంను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆదర్శ కళానిలయం వ్యవస్థాపకుడు చేరాల ప్రకాష్, డాక్టర్ కె.మాణిక్, ప్రముఖ సీనియర్ టి.వి.సినిమా నటులు డాక్టర్ అశోకకుమార్, సినీ, టి.వి నటీమణులు దివ్యవాణి, మలక్‌పేట శైలజ, పి.షన్ముఖశర్మ, హీరో విజయభాస్కర్‌లు పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల పలాస లయన్స్ క్లబ్ అధ్యక్షులు రోణంకి హేమచలం, జనజాగృతి అధ్యక్షులు వెంకటాచలం, ఉద్దానం సాహితీ వేదిక అధ్యక్షులు లండ రుద్రమూర్తి, లలిత కళారంజన అధ్యక్షులు కె.చిన్నఆచారిలు అభినందించారు.

పాఠశాలలకు లైబ్రరీ బుక్స్ వితరణ

విశాలాంధ్ర-పొందూరు : మండలంలోని లైదాం, తోలాపి, లోలుగు, పొందూరు పాఠశాలలకు యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో, స్కూల్ రెడీనెస్ బాల్ వికాస్ ప్రోగ్రాం లో ఇండియా లెటరసీ ప్రాజెక్ట్ మండల స్థాయి సమావేశ నిర్వహణలో భాగంగా ప్రాజెక్ట్ కమ్యూనిటీ ఆర్గనైజేర్ కే శ్రావణి, జి హేమ సుందరులు ప్రాజెక్టు గూర్చి వివరిస్తూ మండలంలో గల వివిధ పాఠశాలల సమస్యలను మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. నేటి తరం విద్యార్థులు విద్యభ్యాసంలో చురుకుతనంగా మెలిగెందుకు లైబ్రరీ బుక్స్ ఎంతో దోహదపడుతుందన్న ఉద్దేశంతో సంస్థ అందించే లైబ్రరీ బుక్స్ ను వినియోగించుకోవాలని వారు కోరారు. ముందుగా మండల విద్యాశాఖ అధికారులు పివి రామరాజు, పట్నాన రాజారావు లను ప్రాజెక్టు చేపట్టే వివిధ కార్యక్రమాలను వారి ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యావంతులు, మేధావులు పాల్గొన్నారు.

అమ్మఒడి కోసం బ్యాంకులు చుట్టూ తల్లులు

విశాలాంధ్ర-జలుమూరు : విద్యార్థులను అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి సంక్షేమ కాన్ని రాష్ట్రంలో అమలు చేశారు. గత మూడేళ్లుగా లక్షలాది విద్యార్థిని విద్యార్థులకు ఈ పథకం మంజూరు అయింది. నిధులు కూడా సకాలంలో అందుకున్నారు. ఈ ఏడాది జూన్ నెల చివరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్షలాదిమంది పిల్లలకు అమ్మ ఒడి పథకం నిధులు అందించేందుకు బటన్ నొక్కారు. సుమారు ప్రారంభించి 20 రోజులు అవుతున్నా చాలామందికి ఈ నిధులు అందలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతినిత్యం పథకం అందుతుందని ఆశతో పలువురు తల్లులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తమ అకౌంట్లో బ్యాంక్ అధికారులచే చెక్ చేయించుకుని లబోదిబోమంటూ ఇంటికి వస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఎంతో ఆశతో చల్లవానిపేట స్టేట్ బ్యాంకు వద్ద తల్లులు భారీగా కనిపించడం విశేషం. ఇప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మానవత్వం చాటుకున్న మండల ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని ఆర్.బెలగాం గ్రామానికి చెందిన జీరు జయరామ్ గత 15 సంవత్సరాలుగా బెలగాం కాంప్లెక్స్ సి.ఆర్.పి గా విధులను నిర్వహిస్తున్నారు. ఇటీవల తన రెండు కిడ్నీలు పాడై కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని తెలిసిన మండల ఉపాధ్యాయులు అందరూ ఏకమై సుమారుగా 75 వేల రూపాయలను మొత్తాన్ని సేకరించి మండల విద్యా శాఖ అధికారి ధనుంజయ మజ్జి,మందస మండల విద్యాశాఖ అధికారి మద్రిపాటి లక్ష్మణరావు చేతుల మీదుగా కవిటి మండల ఉపాధ్యాయులు సమక్షంలో జయరాం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు

- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ విజ్ఞప్తి చేశారు. పొందూరు మండలం లొలుగు సచివాలయాల పరిధిలో లొలుగు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు 11 రకాల ధ్రువపత్రాలు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నాగేశ్వరరావు జడ్పిటిసి లొలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, వైస్ ఎంపీపీ వందన వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్,లొలుగు లక్ష్మునాయుడు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కలుపు నివారణలో రైతులు బిజీ

విశాలాంధ్ర-జలుమూరు: గత రెండు రోజులు కురిసిన వర్షాలకు వరి వెదల్లో కలుపు నివారణకు అవర వైన రసాయన మందులు చల్లేందుకు వాతావరణం అనువుగా ఉందని జలుమూరు వ్యవసాయ అధికారి కె.సురేష్ తెలిపారు. మండల పరిధిలో సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట సాగవ్వగా ఇందులో సుమారు 18,660 ఎకరాల వరకు వరి వెదలు వేశారన్నారు. అదపాదడపా కురుస్తున్న వర్షాలకు మొదటి కలుపు నివారణకు రైతుల సమాయత్తం అవుతున్నారు.

ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశ ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డి.ఎల్.టి.సి, ప్రభుత్వ ఐ టి ఐ, ఎండ మోహన్రావు తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ లో చేరాలనుకునేవారు తమ పూర్తి వివరాలతో ఆన్లైన్లో సమర్పించాలని, సంబంధిత దరఖాస్తులను దరఖాస్తు చేసిన అభ్యర్థులకు దగ్గరలో ఉన్న ఐటిఐ కళాశాలలో వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తులు ఫిట్టర్, మెకానికల్, మోటార్ మెకానికల్, ఎలాక్ట్రీషియన్, వెల్డర్, కోప ట్రేడ్లకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. స్త్రీలకు కుట్టుమిషన్‌లో ప్రత్యేకంగా కోర్సులు ఉన్నాయని, దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన కోరారు.

సూక్ష్మ బంగారు చంద్రయాన్-3 నమూనా

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 21వ వార్డు గాంధీనగర్‌కుల చెందిన ప్రముఖ అంతర్జాతీయ సూక్ష్మ కళాకారుడు కొత్తపల్లి రమేష్ ఆచారి ఇస్రో శాస్త్రీవేత్త ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రయోగాత్మకం చంద్రయాన్ 3 చంద్రమండలంపైకి వెళ్లబోతుంది. దాని నమోనాలు స్వర్ణంతో విక్రమ్ ల్యాండర్ ప్రజ్ఞా రోవర్ సూక్ష్మ కళారూపాలను తయారు చేసి అబ్బుర పరిచారు. దీని బరువు కేవలం 0.700 మిల్లీ గ్రాములు. దీని ఎత్తు కేవలం ఒక సెంటీమీటర్ వెడల్పు రెండు సెంటీమీటర్లు శాస్త్రవేత్తలు చేస్తున్న కృషికి గాను ఈ సూక్ష్మ కళారూపాన్ని తయారు చేశారు. వాటిని తయారు చేసేందుకు ఒక రోజు సమయం పట్టినట్లు కళాకారుడు రమేష్ ఆచారి తెలిపారు.

ఉపాధి పనుల్లో కొండచిలువ కలకలం

విశాలాంధ్ర-సోంపేట : మండలం వలాసపురం గ్రామంలో గల నల్లచెరువుల్లో పని చేస్తున్న ఉపాధి కూలీలకు బుధవారం ఆకస్మాత్తుగా కొండచిలువ కనిపించింది. కూలీలు భయంతో పరుగులు తీశారు. కొద్ది మంది మాత్రం ధైర్యంతో కొండచిలువను కర్రలతో కొట్టి చంపారు. భారీ పొడవున్న కొండచిలువ ఉపాధి పనులు చేసే ప్రదేశంలో ఉండడంతో ఆందోళన కలిగిస్తుందని కూలీలు ఉన్నారు.

ఉద్దానానికి అభివృద్ధి మార్గం చూపిన కొత్తపల్లి

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దివంగత కొత్తపల్లి నర్సయ్య ఉద్దానం ప్రాంతానికి అభివృద్ధి మార్గాన్ని చూపారని జనసేన నాయకుడు లోళ్ల రాజేష్ పేర్కొన్నారు. కొత్తపల్లి నర్సయ్య జయంతి సందర్భంగా బుధవారం బారువ గ్రామంలో నర్సయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతానికి మొట్టమొదట డిగ్రీ కళాశాలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఘనత నర్సయ్యదేనని అన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో సాంకేతిక విద్యా తరగతులకు అవకాశం లభించిందని అందుకు మొట్టమొదట పునాది రాయి వేసిన నర్సయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని మాణిక్యపురం గ్రామ దరిలోని తోటలో పేకాట శిబిరంపై ఎస్సై రాము తన సిబ్బందితో కలిసి దాడిని చేపట్టి నగదుతో పాటు ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మాణిక్యపురం గ్రామ దరిలోని గల కొబ్బరి తోటలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ రాము తన సిబ్బందితో కలిసి వెళ్లి మెరుపు దాడి చేపట్టారు.ఈ మేరకు ఆరుగు వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి 3 వేల నూటాయాభై రూపాయలు నగదు ను స్వాధీనుపరుచుకున్నట్లు తెలిపారు. ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టిపెట్టాలని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కాశీబుగ్గ హరిశంకర్ థియేటర్, శ్రీనివాస లాడ్జి జంక్షన్ వద్ద కాలువ పనులను పరిశీలించారు. కాలువ లింకులు పనులు ముందుగా పూర్తి చేస్తే మురికినీరు రోడ్లపై ప్రవహించకుండా ఉంటుందన్నారు. లింకులు వద్ద పనులు చేసే సమయంలో ఆయా వీధుల ప్రజల రాకపోకలకు చేసేందుకు వీలుగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాలువ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంబాలు, ఇంకా ఏమైనా ఉంటే తక్షణమే తొలగించి కాలువ విస్తరణ పనులు చేపట్టాలన్నారు. అలాగే అంతరకుడ్డ గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బి.టి రోడ్డు పనులను చైర్మన్ పరిశీలించారు. ఈ రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని, నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్‌కు బిల్లులు నిలుపుద చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు పలాస మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, టిపివో సీతారాం, మున్సిపల్ డి.ఈ.ఈ బల్ల హరి, ఎ.ఈ.ఈ అవినాష్, డబ్బీరు నాగు, ఎం.మన్మధరావులు ఉన్నారు.

పవర్ బోరు మంజూరు చేయాలి : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ బత్తులవీధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నీటి సమస్యను పరిష్కరించాలని బత్తులవీధి మహిళలు బుధవారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ వస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ప్రతిపాదన పెట్టి పవర్ బోరు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అప్పటి వరకు ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే కాశీబుగ్గ ఎస్ఎఫ్ఎస్ సమీపంలో రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనుక సిసి రోడ్డు వేయాలని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబును వినతిపత్రంలో కోరారు.

సంక్షేమానికి సంపూర్ణ భరోసా జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం బూరగాం గ్రామంలోని జగనన్న సురక్ష సంక్షేమానికి సంపూర్ణ భరోసా ఎమ్మెల్యే రెడ్డి శాంతి బూరగాం గ్రామంలోని సచివాలయ ప్రాంగణంలో నందు నిర్వహించిన 'జగనన్న సురక్ష' క్యాంపెయిన్ లో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమ విశిష్టతను ప్రజలకు వివరించారు. అనంతరం అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు పొందని లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు గాను సుమారు 277 మందికిపైగా అవసరమైన సర్టిఫికెట్లను సేవా ఛార్జీలు లేకుండా ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం కరుణాకర్ రావు, ఎంపీడీవో జయంతి ప్రసాద్, డిటిబి ప్రసాద్‌రావు, దేవాంగ్ సంఘ నాయకులు ఎం చంద్రయ్య, మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, సర్పంచ్ లు బిజీలి పోళ్లై, ధర్మన కుమార్ రెడ్డి, ఎంపీటీసీ సునీత అప్పో, జేసీసీ కన్వీనర్ ఏనుగుతల సూర్యం,గిరిజన సంఘ నాయకుడు జి అప్పన్న,సర్పంచ్ ప్రతినిధులు సవిరిగాన శ్రీనివాస రావు,పి మోహన్ రావు మరియు మండల అధికారులు,వైసిపి నాయకులు ఏ మురళి,జి రాము,ఎం వరదరాజులు, హెల్త్ డిపార్ట్మెంట్,సచివాల సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన 'కూన'

విశాలాంధ్ర-పొందూరు : మండలంలో తెలుగుదేశం పార్టీకి కీలక నేతగా, పార్టీ అభివృద్ధికి కృషిపరుడుగా, గుర్తింపు పొందిన తండ్యం పంచాయితీ పరిధిలో గల బొట్లపేట గ్రామ మల్లె బాబు తండ్రి ఇటీవల స్వర్గస్తులు అయిన విషయం తెలియడంతో శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్ బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని నెట్టివేసి కోచ్చిన పెద్ద దిక్కును కూల్పోవడం దురదృష్టంగా భావించారు. నందమూరి తారక రామారావు ఆశయాల సాధన కోసం వీరాభిమానిగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం పార్టీ దురదృష్టం గా భావించారు. మన్నె మల్లె బాబు భుజం తట్టి ధైర్యంగా ఉండాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా తండ్రి బాటలో నడవాలని ధైర్యాన్ని కల్పించారు. కుటుంబ బాధ్యతలను సక్రమంగా నడిపి బాధ్యతలను పెంపొందించుకోవాలని కోరారు.మంచి నడవడితో మంచి ఆలోచనలతో తండ్రి బాటలో తనయుడు ఎదగాలని ధైర్యాన్ని కల్పిస్తూ ఎల్లవేళలా సంపూర్ణ సహకారం ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిరిపల్లి రామ్‌మోహన్‌రావు, జిల్లా తెలుగు యువత జనరల్ సెక్రెటరీ బలగ శంకర భాస్కరరావు, పొందూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు, తండ్యామ్ తెలుగుదేశం పార్టీ నేతలు మన్నె రాంబాబు, మన్నె వెంకటరావు, మేక నారాయణరావు, వెలిశెట్టి కామేశ్వరరావులు పాల్గొన్నారు.

నీతి తప్పిన నియామకాలు..!

తెగనమ్ముకుంటున్న జ్యోతిరావు పూలే పోస్టులు..?

- ఆపరేటర్ పోస్ట్ హైడ్

విశాలాంధ్ర-ఆమదాలవలస : కొందరు వ్యక్తిగత స్వార్థం కోసం తనకున్న అధికారాన్ని వినియోగించుకొని ఎంతటి పనిచేసేందుకైనా సిద్ధమవుతుంటారు. ప్రతి ఏటా తరగతులు పెరుగుతున్న కొలది పోస్టులు కూడా పెరుగుతూ వస్తున్నాయి.ఏటా పెరుగు తున్న పోస్టులను తనకు అనుకూలంగా మార్చుకొని తనని నమ్ముకున్న వారికి అమ్ముకునే ప్రయత్నం పాఠశాల అధికారి చేస్తున్నట్లు తెలిసింది. ఆరు నెలలుగా కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ మంజూరై నప్పటికీ ఆ అధికారి పోస్ట్ ను హైడ్ చేసి పాలకులకు సైతం మోసగిస్తున్నట్లు తెలి సింది. మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే పాఠశాల అధికారి తీరు పలువురిని విస్మయ పరుస్తుంది. ఈయన వ్యవహార శైలి పాఠశాల కే పరిమితం కాకుండా ఎదురు ప్రశ్న వేసిన వారి పైన కూడా ఈయన ప్రతాపం చూపు తున్నారు. తన అధీనంలో ఉన్న సిబ్బందిని తనకి ఎదురు తిరిగిన వారిపై ఉసిగొల్పుతో తన దురహంకారాన్ని వ్యక్తపరుస్తున్నారు. మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే పాఠశాల గ్రేడ్ పెరిగి కళాశాల గా ఈ ఏడాది మారింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ప్రవేశాలు కూడా జరిగాయి. ఇందుకుగాను మరికొన్ని పోస్టులు మంజూరయ్యాయి. కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులు బోధించేందుకు నియోజకవర్గ పరిధిలోని వారి నుండి దరఖాస్తులు వచ్చి నప్పటికీ ఆ ప్రాంతంలో ఉన్న రాజకీయ నాయకుల కనుసన్నలలో కొంతమంది దరఖాస్తులు చేయగా, ఆయా దరఖాస్తులు అర్హతలు లేవని తిరస్కరించినట్లు తెలిసింది. అంతేకాకుండా దరఖాస్తు దారులకు పార్టీల ఆపాదించి నియోజకవర్గ నాయకులు వద్ద మెప్పు పొందేందుకు వాటిని తొలగించినట్లు వివరించటం విశేషం. ఎక్కువ మొత్తంలో చెల్లించే వారికి ఆ పోస్టులను తెగ నమ్ముకునేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ అధికారి ఎంతకైనా బరితెగించి వ్యవహరి స్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తన వ్యక్తిగత ప్రయోజనాలకు పావలా పని చూపించి ముప్పావల బేరం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. జ్యోతిబా పూలే బోధన సిబ్బంది నియామకాల్లో ఈయనది ప్రత్యేక రాజ్యాంగ నిబంధన అని నిరుద్యోగులు అంటున్నారు.

- హైడ్ చేసిన కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు... ఇటీవల కొంతకాలంగా కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు మంజూరు అయినప్పటికీ ఆ పోస్టును నియోజకవర్గ పెద్దలకు తెలియకుండా తన బంధు గణానికి అందించేందుకు హైడ్ చేసినట్లు తెలిసింది. పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఇన్స్ట్రక్టర్ బంధువుకు ఆ పోస్టును కట్టబెట్టేందుకు ఈ అధికారి తనకున్న అన్ని బలాలను ఉపయోగిస్తున్నట్లు వ్యక్తమౌతోంది. ఈ విషయమై పాలకులు వద్ద వారి కార్యకర్తల ప్రస్తావించగా ఇటీవల ఆ అధికారితో మాట్లాడగా అటువంటిది ఏమీ లేదని బదిలిచ్చినట్లు తెలిసింది. ఈయన ప్రత్యేక రాజ్యాంగం అమలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్న, అవేవీ తనకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఎదిరించే వారిపై ప్రత్యేక సైలు తన మార్క్ నిబంధన అమలు చేస్తూ మేడిపండు చందాన వ్యవహార శైలి ఉందని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో జరుగుతున్న తీరుపై ఉన్నతాధికారులు, పాలకులు దృష్టి సారించి సామాన్యులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- జగనన్న సురక్షతో అందరికీ ప్రయోజనం

- ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: బుధవారం సరుబుజ్జిలి మండలం తెలికి పెంట సచివాలయం పరిధిలో తెలికి పెంట గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సభాపతి హాజరయ్యారు. టోకెన్లు జనరేట్ చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల పాటు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని వారు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వమే మీ ఇంటి ముందుకు వచ్చి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. ఇదివరకు మండల కార్యాలయాలు చుట్టూ తిరిగినా రాని సర్టిఫికెట్లు నేడు వాలంటీర్లు, గృహసారథులు ఇంటి ముందుకే వచ్చి సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. అర్హులు అయిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు, పత్రాలు సజావుగా తమ ఇంటి వద్దే అందచేయడం జరుగుతుందన్నారు. అలాగే పౌరులందరికీ రక్షణకు కృషి చేసే దిశగా రాష్ట్రంలో 2.6 లక్షల వాలంటీర్లు, 1.5 లక్షల సచివాలయం సిబ్బంది, 3 వేల మండల అధికారులు, 15 వేల పైన జగనన్న సురక్ష క్యాంపులు ద్వారా 1.6 కోట్ల గృహాలను సర్వే చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం ఇదివరకు ఎప్పుడూ ఏ ప్రభుత్వం చేసి ఉండలేదన్నారు. జగనన్న ప్రభుత్వం నిబద్ధతతో పారదర్శకమైన పాలన అందిస్తుందనదానికి ఇది నిదర్శనం అన్నారు. ఉత్తమ పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కే వీ జీ సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు బెవర కృష్ణవేణి, వైస్ ఎంపీపీలు శివానంద బాబు, లావేటి అనిల్ కుమార్, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, బీసీ సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ స్థానిక నాయకులు రావాడ రవి సిహెచ్ ముఖలింగం, మీసాల లక్ష్మణరావు, మీసాల రాము, బాన్నా రాము, కింజరాపు సురేష్ తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆడవరంలో ప్లాస్టిక్ సంచులు వద్దు

- గుడ్డ సంచులు ముద్దు స్కిట్ - పేపర్ బ్యాగ్ డే

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఆడవరం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పేపర్ బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి పరిసరాల విజ్ఞానం లో వాతావరణం మార్పు పాఠ్యఅంశం లో భాగంగా ప్లాస్టిక్ సంచి వద్దు.. గుడ్డ సంచి ముద్దు స్కిట్ ని పిల్లలుచే వేయించారు. ప్లాస్టిక్ వలన అనర్థాలు, పేపర్ బ్యాగ్ లు, గుడ్డ సంచులు వాడటం వలన లాభాలను స్కిట్ ద్వారా పిల్లలు చే అభినయనం చేయించారు. పేపర్ బ్యాగ్ గుడ్డ బ్యాగ్ ప్రదర్శన, మట్టి బొమ్మలు విద్యార్థులతో చేయించి ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ స్కిట్ లో తనుజ, వి.యాస్మిత, జతిన్, అక్షిత, విజయరాజు విద్యార్థులు పాల్గొన్నారు. సహాయ ఉపాద్యాయులు సోనిమిపాపారావు తదితరులు పాల్గొన్నారు.

కాజువే పైనుండి యువకుడు నదిలోకి దూకి మృతి

విశాలాంధ్ర-పాతపట్నం : మహేంద్ర తనయా నదీ సమీపంలో నీలకంఠేశ్వర స్వామి గుడి వద్ద గల కాజువే పై ఈతకై దూకిన ఓ గుర్తు తెలియని యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్ఐ యాసిన్ మహమ్మద్. దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగికి గుర్తింపునిచ్చేది వారి పనితనమే

విశాలాంధ్ర-కవిటి: ఉద్యోగికి గుర్తింపునిచ్చేది వారి పనితనమేనని ప్రధానోపాధ్యాయుడు ఖగేశ్వర రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బి జి పుట్టుగ పాఠశాలలో 11 సంవత్సరాలు ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విధులు చేపట్టి బదిలీపై వెళ్లిన సరళ మేడం కు ఉపాధ్యాయులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఖగేశ్వరం రావు మాట్లాడుతూ ఉద్యోగికి గుర్తింపుని ఇచ్చేది వారి పనితనమేని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు విద్యార్థులు గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది బాబురావు, వి ప్రసాద్ బాబు, శాంతమూర్తి, అమరంతోపాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉపాధ్యాయులు తమ వృత్తిలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు అన్నారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సాలువలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో పనిచేసిన కాలంలో వారి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారని, క్రమశిక్షణ గల విద్య నేర్పించారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు పిజియో థెరపి ముఖ్యం : ఎంఈఓ

విశాలాంధ్ర-హిరమండలం : ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియో థెరపి చాలా అవసరమని ప్రతీ ఒక్క దివ్యాంగల పిల్లల తల్లిదండ్రులు వినియోగించు కోవాల్సిందిగా మండల విద్యా శాఖధికారి కిలారి రాంబాబు తెలిపారు. హిరమండలంలోని భవిత కేంద్రంలో పిజియో థెరపిస్టులు డా. గ్రేస్ శాంతి, పిజియో థెరపి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కె.రాంబాబు మాట్లాడుతూ ప్రతీ బుధవారం భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు పిజియో థెరపి నిర్వహించడం జరుగుతుందని, పిజియో థెర పి ఎంత గానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సీతం నాయుడు, ఎస్ గోవిందరావులు పిల్లలు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రోగి కోసం రక్తదానం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో ఒక నిరుపేద రోగికి అత్యవసర రక్తం అవసరం కావడంతో సోంపేట రోటేరియన్ డాక్టర్ రమేష్‌కుమార్ బుధవారం రక్తదానం చేసి ఆదుకున్నారు. ఆయన జన్మదినం కావడంతో తోటి రోటరీ సభ్యులతో కలిసి రక్తదానంతో పాటు పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దుద్ది శ్రీనివాస్, కార్యదర్శి పి.వి.కృష్ణారావు, ట్రెజరర్ కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పలాస : సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు జగనన్న సురక్ష ఒక వరమని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పలాస వైస్ ఎంపిపి సవర దాలమ్మ అన్నారు. బుధవారం మండలం లొత్తూరు పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న జగనన్న సురక్ష ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, ఎంపిడివో రమేష్‌నాయుడు, తహశీల్దార్ మధుసూధనరావులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

ఎన్‌హెచ్ఎ1 పిడి, పీకే సింగ్

విశాలాంధ్ర-కవిటి : మొక్కలు నాటి వాటి సంరక్షణ ద్వారా మానవ మనుగడ ముడి పడి ఉందని ఎన్‌హెచ్ఎఐ, పిడి, పీకే సింగ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని కరాపాడు టోల్ ప్లాజా ఆవరణంలో అజాద్ కి అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ హెచ్ఎఐ, పిడి, పీకే సింగ్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సెంథిల్ కుమార్, వి వి కె వి. ప్రసాద్,ఎన్ హెచ్ ఎ ఐ సిబ్బంది, కరపాడు టోల్ ప్లాజా సిబ్బంది, ధరంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు తప్పవు

రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యులు లక్ష్మీరెడ్డి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ఎవరైనా వారి వారి విధులను సక్రమంగా నిర్వహించకుంటే అటువంటి వారి పై చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మెళియాపుట్టి మండలం, చాపర గ్రామంలోనున్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సరుకుల నిల్వలకు, రికార్డుల్లో ఉన్న వాటికి చిన్న చిన్న వ్యత్యాసాలను పరిశీలించారు. దీనికి సంబంధించి అంగన్వాడీ నిర్వాహకురాలకు ప్రశ్నించారు. ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి తమకు అంగన్వాడీ కేంద్రం ద్వారా సరుకులు కొన్ని ఇవ్వలేదని ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం సాయంత్రం తన బృందంతో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. దీనిపై సదరు ఫిర్యాదుదారునికి సైతం అంగన్వాడీ కేంద్రానికి పిలిచి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రస్తుతం సరుకులు సక్రమంగా అందుతున్నది? లేనిది? అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో గల ఎఫ్.సి.ఐ గోడౌన్ ను సందర్శించారు అక్కడ వేయింగ్ మిషన్ పనిచేయకపోవడంపై సంబంధిత అధికారికి అడగడంతో దీనిపై ఈ విషయమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని సిఎస్డిటి భీమారావు తెలిపారు. అనంతరం నేలబొంతు ఆశ్రమం సందర్శించారు. అంతకు ముందు బందపల్లి ఆశ్రమం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్శనలో ఆయనతోపాటుగా రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యులు జి. దేవి, ఐసీడీఎస్ పీవో విజయభారతి, సిడిపిఓ విమలరాణి, తహసిల్దార్ సరోజిని, మండల విద్యాశాఖ అధికారి దేవేందర్ రావు, సిఎస్డిటి భీమారావు, ఇతర శాఖధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

దేశానికి వెన్నెముక రైతులే.. ఉద్యోగులు కాదు

- పెరిగిన కూరగాయల ధరలు, రైతుల కష్టాలపై సోషల్ మీడియాలో చక్కర్లు
- రైతులను ప్రోత్సహిస్తే అందుబాటులో ధరలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: నేడు ప్రపంచ వ్యాప్తంగా తినే ఆహార పదార్థాలను రైతులు కష్టించి పండించిన పంటల దిగుబడే... రాష్ట్రంలో రైతులు గూర్చి ప్రజాప్రతినిధులు ఏ సమావేశాలు పెట్టినా దేశానికి వెన్నెముక రైతేనంటూ ప్రసంగాలకే పరిమితమైందని ఆచరణలో ఏ నాయకుడు ఏ ప్రభుత్వం చూపలేదని, ఉద్యోగులకు, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు (ఉద్యోగులు, కార్పొరేట్ సంస్థల రాయితీలకు మేము వ్యతిరేకం కాదు) రైతులను ప్రోత్సహిస్తే రైతుకు చేతినిండా పని, ప్రజలకు కావలసినంత ఆహార ధాన్యాలు, పంటల సాగు విస్తీర్ణం పెరిగి వ్యవసాయ విప్లవం రాబోతుందన్నారు. అప్పుడు మార్కెట్లో అన్ని ఆహార ధాన్యాలు, కూరగాయల ధరలు సామాన్యుడికి కూడా అందుబాటు ధరలో లభిస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలు, నేడు కూరగాయల ధరలు అమాంతం కొడెక్కిన ధరలుపై ప్రతి సామాన్యుడు, ప్రభుత్వాలు ఆలోచించే విధంగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నేడు రోజు రోజుకు ఒక్క టమోటా, పచ్చిమిర్చి ధరలు పెరిగి మీరు ఇంతలా ఇబ్బంది పడుతున్నాయనుకుంటే .. అదే రేపటి రోజు రైతు వ్యవసాయంను వదిలేసి అందరిలా సాఫ్ట్వేర్ కాకపోయినా కూలి పనులంటూ బెంగళూరు, హైదరాబాద్, మద్రాసు, ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, నగరాలకు కువైట్ సౌదీ అరేబియా, ఉగాండా, బహరైన్ అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, వంట దేశాలకు వలస పోతే మరి వంకాయలు, బీరకాయలు, బెండకాయలు, సొరకాయలు, క్యాలీఫ్లవర్, క్యాబేజీ గడ్డ, ఉల్లిగడ్డ, ఎర్రగడ్డ, బియ్యం, బెండలు కంది పప్పు, మినపప్పు, గోధుమలు, జొన్నలు, రాగులు, సజ్జలు, మెంతాకు, పాలకూర, గోంగూర ఇంకా చాలా రకాల పంటలను రైతులు పండించపోతే ఏమీ తింటారు. రెడ్ మి తింటారా, ఆపిల్ ఫోన్ తింటారా, కూరలోకి 4జి వాడు తారా ,సాయంత్రం స్నాక్ లోకి 5జి తింటారా, మాకు రావలసిన బకాయిలు రాలేదంటున్నారు మరి రాత్రింబవల్లు పనిచేసే రైతన్నకు డిఏలు డిఆర్లు ఇవ్వక పోయినా ఫర్లేదు కనీసం పంటకు పెట్టిన పెట్టుబడికీ 20 నుండి 30శాతం లాభం రావాలని కోరుకోండి! అపుడు ఈ డిఏల డీఆర్లు కోసం వెంపర్లాడాల్సిన పనిలేదు. దేశానికి వెన్నెముక రైతే కానీ ఉద్యోగులు కాదు. ఒక ఉద్యోగి పదవీ విరమణ చేసినా, చనిపోయినా, ఆస్థానంలో పనిచేయడానికి కొన్ని వేల మంది క్యూలో నిరుద్యోగులు ఉంటారు. కానీ ఒక రైతు వ్యవ సాయం వదిలేసినా, మరణించినా, ఆత్మహత్య చేసుకొన్నా, తిరిగి వ్యవసాయం చేయడానికి ఎంత మంది ముందు కొస్తారు. ఉన్నంతలో మనలో చాలా మంది ఏ లోటూ లేకుండానే హాయిగానే బతుకుతున్నారు మన బెనిఫిట్స్ కొద్దిగా వదిలి కాస్తా రైతులను గూర్చి ఆలోచించండి!! అందుకే రైతులను ఆదుకోండి : వ్యవసాయాన్ని బతికించండి... అంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

నియోజకవర్గంలో వ్యవసాయ సేద్యానికి సహకారం

- నారాయణపురం ఎడమ కాలువ ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు
- కింతలి ఛానల్ పరిధిలో 1200 ఎకరాల్లో ఖరీఫ్ సాగు
- ప్రతి ఎకరానికి సాగునీరందించేలా చర్యలు తీసుకోవాలి
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం ఆయన నారాయణపురం ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ప్రాంతాలను పరిశీలించారు.కింతలి ఛానల్ పరిధిలో బెలమాం,లొద్దలపేట, తాడివలస, లచ్చయ్య పేట గంద్రేడు, బొడ్డేపల్లి, మొదలవలస, కింతలి ఆయా గ్రామాల రైతులు ఇటీవల సభాపతిని కలిశారు.తమ గ్రామాల పరిధిలో 1200 ఎకరాలకు సాగునీరు సక్రమంగా అందటం లేదన్నారు. దీనివలన సాగుకు అవాంతరాలు ఏర్పడుతున్నాయన్నారు. సాగునీరు సక్రమంగా లభ్యం కాకపోవటానికి గల వాస్తవిక పరిస్థితులను రైతులు, సభాపతికి వివరించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను పరి శీలించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం ఉదయం ఆయా ప్రాంతాలను సభాపతి పరిశీలించారు. అనంతరం సభాపతి మాట్లాడారు. సుమారు 18,500 ఎకరాలకు నారాయణపురం ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందుతుంద న్నారు. కావలి వారధి వద్ద,డైవర్షన్ ద్వారా కింతలి ఛానల్ కు సాగునీరు అందేలా అధికారులు డిజైన్ చేపట్టారన్నారు. కొన్ని సంవత్సరాలు కాలం నుండి ఇదే విధంగా, ఈ గ్రామాలకు సాగునీరు లభ్యం అవుతుందని వివ రించారు. అయితే గత కొద్దికాలం క్రితం నీటి ప్రవాహం ఉధృతి పెంచే విధంగా మెయిన్ కెనాల్ పనులను ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేపట్టారన్నారు. కాలువ నీరు దిగువ ప్రాంతానికి విరివిగా ప్రవహించేలా నిర్మాణాలు చేపట్టారన్నారు. దీని వలన కింతలి ఛానల్ కు సాగునీరు అందే నీరు అప్ లిఫ్ట్ కావడంలో ఇబ్బంది లు తలెత్తుతున్న విషయాన్ని గుర్తించారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఈ 10 గ్రామాలకు నారాయణ పురం ఎడమ కాలువ ద్వారా వచ్చే సాగునీరే ప్రధాన ఆధారం అన్నారు.ఈ పరిస్థితులలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సభాపతి ఇరిగేషన్ అధికారి సుధాకర్‌కు ఆదేశించారు. ఇందు కోసం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సాగుకు అవసరమయ్యే విధంగా,ఎడమ ప్రధాన కాలువ నుండి,కింతలి ఛానల్ కు బైఫరికేట్ అయ్యే చోట నీటి నిల్వలు ఉంచేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఇందుకోసం తాత్కాలిక చర్యలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ పూర్తయిన వెంటనే కింతలి ఛానల్‌కు సంపూర్ణంగా సాగునీరు అందేలా అవసర మయ్యే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుడు, చింతడ ప్రసాద్, స్వామినాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణ కుమారి, బెండి గాంధీ, కనుగుల కిషోర్ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పని చేస్తున్నారని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేలా పాలన సాగిస్తున్నారని, ప్రతీ కుటుంబాన్ని ఆదు కునేందుకు అండగా ఉండేందుకు సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు సంకల్పించారని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మంగళవారం బెల్లుపడలో సచివాలయం ప్రాంగణంలో 12,13 వార్డ్ లకు సంబంధించి జగనన్న సురక్ష క్యాంపైన్‌ను కమీషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు ఎవ్వరు అధైర్య పడాల్సిన పని లేదని, అర్హత గల లబ్ధిదారులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా సచివాలయ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా ప్రతీ ఒక్క కుటుంబం 3 నుండి 4 పథకాలుతో లబ్ధి పొందుతుందని, సచివాలయ వ్యవస్థ పెట్టి లక్షల ఉద్యోగాలు ఇచ్చారని తెలియజేసారు. పలువురికి ఈ సందర్భంగా వివిధ ధృవీకరణ పత్రాలను రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ వైస్ ఛైయిర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు బచ్చు జగన్నాధం, నీలాపు లక్ష్మి, మున్సిపాలిటీ బూత్ మేనేజర్ బలివాడ ప్రకాష్ పట్నాయక్, నీలాపు డిల్లీ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకై ఉద్యమానికి సిద్ధం కండి

- జాతీయ బీసీ నేత బోడే రామచంద్ర యాదవ్
- ఈనెల 23న నూతన రాజకీయ పార్టీ ప్రకటన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మన హక్కుల సాధనకై బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజనలంతా ఉద్యమానికి సిద్ధం కావాలని జాతీయ బీసీ నేత బోడే రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. దీనికోసం రాష్ట్రంలో నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. స్థానిక పెద్దపాడు రోడ్డులో గల పద్మావతి కళ్యాణమండపంలో బుధవారం సాయంత్రం ప్రజా సింహగర్జన సన్నాహక సభలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బహుజనుల ఐక్యత కోసం, హక్కుల సాధన కోసం చర్చ నిర్వహించి, ఆనంతరం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తొలుత ఆయనకు యాదవ సోదరులు భారీ జనసందోహం నడుమ బాణాసంచా కాలుస్తూ, భారీ గజమాలతో స్వాగతం పలికారు. శ్రీకాకుళం ఆర్ సి వై టీమ్ జరిగిన ఈ సమావేశంలో జాతీయ బీసీ నేత బోడే రామచంద్ర యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి అన్నది శూన్యమని పేర్కొన్నారు. కుటుంబ రాజకీయాల తప్ప ప్రజా రాజకీయాలు రాష్ట్రంలో కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం, బిజెపి, జనసేన, కాంగ్రెస్, తదితర రాజకీయ పార్టీలన్నీ వారివారి స్వార్ధపూరిత అభివృద్ధికి ప్రయత్నిస్తున్నాయి తప్ప, ప్రజా సమస్యలను మాత్రం పక్కన పెడుతున్నాయని రామచంద్ర యాదవ్ విమర్శించారు. ఈ నెల 23 న మంగళగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి సభకు బడుగు బలహీన వర్గాల ప్రజాప్రతినిధులందరూ, ప్రజాసంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బహుజనుల నాయకులు కాగితాపు వెంకట రమణ, పానిలా ప్రసాద్, ఇప్పిలి చిన్న, పిట్టా చంద్రపతిరావు, కంత వేణు, జాడ శ్రీను, కలగ కన్నంనాయుడు, ముద్దాడ రాజశేఖర్, గద్దేబోయిన కృష్ణ, ఎం.శ్రీనివాసరావు, నారాయణ రావు చౌదరి తదితరులు ఉన్నారు.

ఉమ్మడిగా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-గార : మండలం రామచంద్రపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో కాంపాక్ట్ బ్లాక్ (ఒకే దగ్గర పొలాలు ఉన్న రైతులు వద్ద ప్రకృతి వ్యవసాయం చేయించడం) రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గనమ్మ మాట్లాడుతూ వరి పంట లో విత్తనం వేసినప్పటినుండి మరల పంట తీసేంతవరకు కూడా పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గూర్చి వివరించారు. ఈ కాంపాక్ట్ బ్లాక్ లో ఎటువంటి ఎరువులు పురుగు మందులు జోలికి పోకుండా ప్రకృతి చేయొచ్చు పద్ధతిలో పంటలు పండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, లలిత పాల్గొన్నారు. ప్రకృతి సాగు క్షేత్రాలను సందర్శిస్తున్న డి.పి.ఎం.. మండలం మనసబుపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ప్రోజెక్ట్ అధికారి రేవతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించారు. అలాగే నవధాన్యాల సాగు చేస్తున్న క్షేత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా డిపిఎం మాట్లాడుతూ మహిళా రైతులకు పెరటి తోటల పెంపకం, అలాగే ఖరీఫ్లో వరి పంటలో ఆచరించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. గట్లపై కూరగాయలు సాగు చేసుకోవడం వల్ల లాభాలు గురించి కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చెఱువు పనులకు ఆటంకం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధి బెల్లుపడా మార్గంలో కోటేరు బందగా పిలువబడే చెఱువు మరమ్మతులకు 74లక్షల రూపాయలు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న బెల్లుపడాకు చెందిన పలువురు అక్కడకు చేరుకుని పనులు నిలిపి వేయాలని కోరారు. ఎల్లమ్మ గుడి వద్ద బెల్లుపడా పెద్దలు ఆశి చిరంజీవులు, బడే దొరబాబు, తిప్పన కూర్మారావు, అనపాన పితాంబరు, కొండా శంకర్, ఉప్పాడ చిన్నబాబు, ఏదురు రాజు, దుర్గాశి పాపారావు తదితరుల ఆధ్వర్యంలో సమావేశమై సుమారు 33 ఎకరాల విస్తీర్ణంలో ఉండే కొటేరు బంద చుట్టు ప్రక్కల చాలా అక్రమణలు జరిగాయని, బంద విస్తీర్ణం పై సర్వే జరిపి ఆక్రమణలు తేల్చాక అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేసారు. వర్షాలు ప్రారంభమైనందున బంద పనులు చేపట్టే క్రమంలో బంద నీటిని సమీపంలోని పొలాల్లోకి తరలించాల్సి వస్తుందని, అదే జరిగితే నారు మడులు పూర్తిగా దెబ్బ తింటాయని, వర్షాకాలం తర్వాత పనులు చేపట్టాలని బెల్లుపడా గ్రామస్తులు సూచించడంతో చెఱువు పనులకు ఆటంకం ఏర్పడింది.

మరుగుదొడ్లపై సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పలాస : గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లపై త్వరగతిన సర్వే పూర్తి చేయాలని ఎంపిడివో రమేష్‌నాయుడు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయా లేదా, ఇంకుడు గుంతలు ఉన్నాయా లేదా, మరుగుదొడ్లు సెప్టిక్ ట్యాంక్ పొడైన వివరాలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. ఒక ఇంకుడు గుంత ఉంటే మరో గుంత నిర్మాణంనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా పంచాయతీ రిసోర్సు పర్సన్ పేరాడ ఆనందరావు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, కార్యదర్శులు లండ శ్రీధర్, సుధాకర్, డి.రవి, కింతల రవిలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని కోటబొమ్మాళి సచివాలయంలో ఆయా సర్పంచ్‌లు కాళ్ళ సంజీవరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన వారికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అంటూ కొనియాడారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పార్టీని ఆదరించాలని వేడుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అరుపునుంచి ఎన్నోపథకాలను అందించి అన్ని విధాలుగా లబ్ధిపొందేలా ప్రజలకు అండదండలుగా ఉంటున్న పార్టీ వైసీపీయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం, వైఎస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, బోయిన క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ఆయువు... హరిబాబు

విశాలాంధ్ర-పలాస : వ్యాయామ విద్య ఉపాధ్యాయునిగా 25 సంవత్సరాల్లో ఆటకు ఆయువు పోసి, ఎందరో క్రీడారత్నాలను తీర్చిదిద్దిన కె.హరిబాబు నేటి క్రీడారంగానికి స్ఫూర్తికిరణమని పలువులు వక్తలు అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జెడ్.పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా హరిబాబు పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పలాసలో పిఈటి సంఘం ఆధ్వర్యంలో హరిబాబును సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడా రంగంలో హరిబాబు చేసిన సేవలు గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పిఈటి సంఘం సంయుక్త కార్యదర్శి పి.తవిటయ్య, జిల్లా జోనల్ సంఘం ప్రతినిదులు ఎస్.రామారావు, సి.హెచ్.పద్మలోచనం, ఎస్.వి.జోగారావు, పి.గజేంద్ర, బి.శంకరరావు, ఎస్.చంద్రశేఖర్, పి.రవికాంత్, జి.లోకేశ్వరరావులు పాల్గొన్నారు.

నిజం మాట్లాడితే నిరసనలా? : వైసీపీ నాయకులు రెచ్చగొడితే శాంతించే ప్రసక్తే లేదు

విశాలాంధ-కవిటి: వాలంటీర్ల సేవలు వారికి జరుగుతున్న అన్యాయంతో పాటు కొంతమంది వాలంటీర్లు చేస్తున్న అరాచకాలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మానవత్వంతో వాస్తవం మాట్లాడితే వాలంటీర్లు నిరసనకు దిగడం సరైందికాదని వైసిపి నాయకులు రెచ్చగొడితే జనసేన పార్టీ తడాఖా చూపిస్తుందని ఇచ్చాపురం జనసేన పార్టీ నాయకులు లోళ్ళ రాజేష్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఉదయం కవిటి మూడు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నిరసన గల వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వాలంటీర్లకు జనసేన పార్టీకి ఎటువంటి విభేదాలు లేవని, మానవత్వంతో తమ అధినేత పవన్ కళ్యాణ్ ఉన్నత చదువులు చదివిన వాలంటీర్లకు గౌరవ వేతనం పేరుతో దోపిడీ చేస్తున్నారని వారికి ఎలా సరిపోతుందని వారి జీవితంకి ప్రభుత్వం భరోసా ఇస్తారని ఉద్దేశంతో మాట్లాడారని, గ్రామాల్లో కొంతమంది వాలంటీర్లు చేసిన అరాచకాలను ప్రశ్నించారని అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో సుమారు 15 వేల మంది మహిళలు ఆచూకీ లేదని దీనికి ఏ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాధానం చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వారాహి యాత్రను ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చూసిందని ప్రజలు స్వచ్ఛందంగా యాత్రకు తరలిరావడంతో వేరే గత్యంతరం లేక వాలంటీర్లును రెచ్చగొట్టి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ జనసేన నాయకులు ప్రశాంత్,పృధ్వి, కాశీ,ఉమ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన గ్రామ సచివాలయ వ్యవస్థ పరిపాలనలో ప్రజానీకానికి చేదోడు వాదోడుగా నిలిచిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్పీకర్ తమ్మినేని హాజరయ్యారు. రావి వలస గ్రామంలో 28 లక్షల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన రక్షిత మంచినీటి పథకానికి స్పీకర్ తమ్మినేని ప్రారంభోత్సవం చేశారు. 21.80 లక్షల అంచనాలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామం సర్వాంగ సుందరంగా రూపు దిద్దించడమే తన అభిమతన్నారు. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లో రైతులకు మేలైన సాగుకు రైతు భరోసా కేంద్రాలు సాయంగా నిలుస్తున్నాయన్నారు. పంట ప్రారంభ కాలంలో విత్తనాలు, ఎరువులు వంటివి రైతులకు సబ్సిడీతో కూడిన ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. పంటకు మెరుగైన మద్దతు ధర కూడా ఆర్ బి కే ల ద్వారా దక్కుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కె వి జి సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, బి సి సెల్ డైరెక్టర్ మూఢడ్ల రమణ, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్రి రామారావు, స్థానిక సర్పంచ్ కృష్ణా మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలు.. ఓ చక్కని పాలనా వ్యవస్ట : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



విశాలాంధ్ర-కొత్తూరు : వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామ సచివాలయాల ఏర్పాటు ప్రజలు కు అందుబాటులో ఉండే ఒక చిక్కని పరిపాలన వ్యవస్థ అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం అమె మండలం గొట్టేపల్లి పంచాయతీ లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయంల నూతన భవనాలను అమె ప్రారంభించారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, పైసా ఖర్చు లేకుండా అవసరమొచ్చిన వివిధ ధ్రువీకరణ పత్రాలు జారికి. ఇతర సమస్యలను తెలుసు. కోవడానికి వీలుగా జగనన్న సూరక్షా సమావేశాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శాంతి తెలిపారు అంతకుముందు ఆమే మెట్టూరు గ్రామంలో జగనన్న సురక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైపీపీ మండల కమిటి అధ్యక్షులు సారిపిల్లి ప్రసాదరావు, పిఏసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ, కొత్తూరు సామాజిక ఆసుపత్రిడైరెక్టర్ మొజ్జడా చక్రపాణి, వైపీపీ జిల్లా కార్యదర్శి బుర్లే శ్రీనివాసరావు అధికారులు, ఆయా సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ణంక్షేమ పథకాలకు రక్ష జగనన్న సురక్ష

- ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటీ: సంక్షేమ పథకాలకు రక్ష జగనన్న సురక్ష అని స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని శిలగాం సచివాలయం పరిధిలో మండల పరిషత్ అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొని మాట్లాడుతూ అర్హులై ఇంకా మిగిలిన లబ్ధిదారులకు నేరుగా సచివాలయంలో సమావేశం జరిగిన రోజున వారి వినతి స్వీకరించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు.అనంతరం వివిధ రకాల ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పి రామచంద్ర రావు, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,బద్రి ప్రకాష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, పీఎం తిలక్,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు,వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.